## 97వ అధ్యాయం

## ٩٧ - بابُ الإستِخَارَةِ وَالْمُشَاوَرَةِ
## ఇస్తిఖారా మరియు పరస్పరం సంప్రతింపులు జరుపుకోవటం గురించి....

قال الله تعالى: ﴿وَشَاوِرْهُمْ فِي ٱلْأَمْرِ﴾ [آل عمران: ١٥٩]، وقال تعالى: ﴿وَأَمْرُهُمْ شُورَىٰ﴾ [الشورى: ٣٨] أي: يَتَشاوَرُونَ بَيْنَهُم فِيهِ.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెల విచ్చాడు:

"(ప్రవక్తా!) ముఖ్య వ్యవహారాల్లో వారిని (నీ అనుచరుల్ని) కూడా సంప్రదించు."

*(ఆలి ఇమ్రాన్ : 159)*

"వారు (అంటే విశ్వాసులు) తమ వ్యవహారాలను పరస్పర సంప్రదింపుల ద్వారా నడుపుకుంటారు." *(అష్ షూరా : 38)*

٧١٨ - عن جابرٍ رضي الله عنه قال: كَانَ رسولُ اللهِ ﷺ يُعَلِّمُنَا الاستِخَارَةَ في الأُمُورِ كُلِّهَا كالسُّورَةِ مِنَ القُرْآنِ، يَقُولُ: «إذا هَمَّ أَحَدُكُمْ بالأمرِ، فَلْيَرْكَعْ رَكعَتَيْنِ مِنْ غَيْرِ الفَرِيضَةِ، ثم لِيَقُلْ: اللَّهُمَّ! إنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ، وأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ، وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ العَظِيمِ؛ فَإنَّكَ تَقْدِرُ وَلَا أَقْدِرُ، وَتَعْلَمُ وَلَا أَعْلَمُ، وَأَنتَ عَلَّامُ الغُيُوبِ. اللَّهُمَّ! إنْ كُنتَ تَعلَمُ

718. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) మాకు అన్ని పనుల కోసం ఇస్తిఖారా ప్రార్థనను దివ్యఖుర్‌ఆన్‌లోని సూరా నేర్పించినట్లు నేర్పించేవారు. "మీరు ఏదయినా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు రెండు రకాతుల నఫిల్ నమాజ్ చేసి ఆ తరువాత ఈ విధంగా ప్రార్థించాలి" అని ఉపదేశించేవారు:

"అల్లాహుమ్మ ఇన్నీ అస్తఖీరుక బిఇల్మిక వ అస్తఖ్‌దిరుక బి ఖుద్‌రతిక వ అస్‌అలుక మిన్ ఫజ్లికల్ అజీమి. ఫ ఇన్నక తఖ్‌దిరు వలా అఖ్‌దిరు వ తాలము వలా ఆలము వ అంత అల్లాముల్ గుయూబ్. అల్లాహుమ్మ ఇన్ కుంత తాలము అన్న హాజల్‌అమ్ర

أَنَّ هٰذَا الأمرَ خَيرٌ لي في دِيني وَمَعاشِي وَعَاقِبَةِ أَمرِي - أَوْ قالَ: عَاجِلِ أَمْرِي وَآجِله - فاقْدُرْهُ لي وَيَسِّرْهُ لي، ثمَّ بَارِكْ لي فِيهِ، وَإِن كُنتَ تَعْلمُ أَنَّ هٰذَا الأمرَ شرٌّ لي في دِيني وَمَعَاشِي وَعَاقِبَةِ أمري - أَو قال: عَاجِلِ أَمرِي وَآجِلِهِ - فاصْرِفهُ عَنِّي،

ఖైరున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ అవ్‌ఖాల ఫీ ఆజిలి అమ్రీ వ ఆజిలిహీ ఫఖ్‌దుర్‌హు లీ వ ఇన్‌కుంత తాలము అన్న హాజల్ అమ్ర షర్రున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ అవ్ ఖాల ఫీ ఆజిలి అమ్రీ వ ఆజిలిహీ ఫస్‌రిఫ్‌హు అన్నీ వస్‌రిఫ్‌నీ అన్‌హు వఖ్‌దుర్‌లియల్ ఖైర హైసు కాన సుమ్మ రజ్జినీ బిహీ."

దేవా! నేను నీ జ్ఞాన భాగ్యంతో సాఫల్యాన్ని ప్రసాదించమని అడుగుతున్నాను. నీ అధికార సాయంతో (నా దశ దిశలను మలచుకునే) శక్తిని ప్రసాదించమని కోరుతున్నాను. మహోన్నతమైన నీ అనుగ్రహాన్ని ప్రసాదించమని అభ్యర్థించుకుంటు న్నాను. నిశ్చయంగా నువ్వే అధికారం కలవాడివి. నాకు ఎలాంటి అధికారమూ లేదు. నీకు అన్నీ తెలుసు. నాకు ఏమీ తెలియదు. అగోచర జ్ఞానివి నీవే. దేవా! నీ జ్ఞానం ప్రకారం ఈ పని ధార్మికంగా, ప్రాపంచికంగా, పరలోక పరిణామం రీత్యా (లేదా) త్వరగా లేక ఆలస్యంగా నాకు ప్రయోజనకరమైతే దాన్ని నా అదృష్టంలో ఉంచు. దాని సాధనను నా కొరకు సులభతరం చెయ్యి. దాన్ని నా కొరకు శుభప్రదమైనదిగా చెయ్యి. కాని ఒకవేళ నీ జ్ఞానం ప్రకారం ఈ పని ధార్మికంగా, ప్రాపంచికంగా పరలోక పరిణామం రీత్యా (లేదా) త్వరగా గానీ, ఆలస్యంగా గానీ నాకు నష్టం కలిగించేదయితే దాన్ని

وَاصْرِفْنِي عَنْهُ وَاقْدُرْ لِي الخَيْرَ حَيْثُ كَانَ، ثُمَّ رَضِّنِي بِهِ» قال: «ويسمّي حاجته». رواه البخاري.

నా నుండి దూరంగా ఉంచు. దాని బారి నుండి నన్ను కాపాడు. సాఫల్యం ఎక్కడు న్నాసరే దాన్ని నా అదృష్టంగా మలచు. ఆ తరువాత నా మనసు దానిపై కుదుట పడేలా చెయ్యి."

(హాజల్ అమ్ర అనేచోట) తమ అవస రాన్ని పేర్కొనాలి. *(బుఖారీ)*

*(సహీహ్ బుఖారీలోని తహజ్జుద్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

నిఘంటువులో 'ఇస్తిఖారా' అంటే శ్రేయాన్ని ఆశించటం అని అర్థం. మనిషి ఇస్తిఖారా ప్రార్థన ద్వారా దేవుడు తనకు శ్రేయస్కరమైన మార్గాన్ని చూపుతాడని ఆశిస్తాడు. ఇకపోతే ఆ ప్రార్థన స్వీకృతిని పొందిందా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవటం అసాధ్యం. ఇస్తిఖారా ప్రార్థన చేసిన వ్యక్తికి కలలో తనకు ఎదురైన సమస్యకు సంబంధించి పరిష్కార మార్గం కనిపిస్తుందని లేదా మనసు సరైన నిర్ణయం వైపు మొగ్గుతుందని సాధారణంగా కొంతమంది చెబుతుంటారు. కాని అలా జరుగుతుందని హదీసుల్లో ఎక్కడా చెప్పబడలేదు. దైవం కోరితే ఎవరికయినా స్వప్నావస్థలో పరిష్కార మార్గాలు కనిపించవచ్చు లేదా దేవుని తరపునుండి మనసులో సరైన నిర్ణయాలూ జనించవచ్చు. అయితే అందరి విషయంలోనూ అలా జరుగుతుందని మాత్రం ఇతమిత్థంగా చెప్పలేము. కనుక ఇస్తిఖారా చేసిన తరువాత దైవిక సంకేతాల కోసం ఎదురుచూడకుండా బాగా ఆలోచించి తమ దృష్టికి ప్రయోజనకరంగా తోచిన నిర్ణయాలే తీసుకోవాలి. దైవం తలిస్తే దానివల్ల తప్పకుండా మేలు కలుగుతుంది.

ఇస్తిఖారా ప్రార్థనకు ముందు రెండు రకాతుల నఫిల్ నమాజ్ చేయవలసి ఉంటుంది. కనుక నమాజ్ చేయకూడని వేళలు మినహా ఇతర సమయాల్లో ఎప్పుడయినా ఈ ప్రార్థన చేయవచ్చు. చాలామంది ఇస్తిఖారా ప్రార్థనను రాత్రి పడుకోబోయేముందు చేయాలని అనుకుంటుంటారు. అవన్నీ ఒట్టి మాటలే. ఇస్తిఖారా ప్రార్థన ఎప్పుడయినా రెండు రకాతుల నఫిల్ నమాజ్ తరువాత లేదా నమాజులోనే తషహ్హుద్, దరూదె షరీఫ్‌ల తరువాత సలాంకు ముందయినా చేయవచ్చు. అలాగే సజ్దాలో ఉన్న స్థితిలోనయినా చేయవచ్చు. ప్రార్థన కంఠస్తం లేకపోతే నమాజ్ చేసుకున్న తరువాత పుస్తకంలో చూసి కూడా చదువుకోవచ్చు.